ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేటికేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

సోమవారం 23 - 06 - 2025 | హైదరాబాద్ | సంపుటి: 16 | సంచిక: 144 | పేజీలు : 12 | వెల : 2/-

## కొత్త సంప్రదాయాలతో భక్తులకు ఇబ్బంది కలిగించ వద్దు



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

కొత్త సంప్రదాయాలకు తెరతీసి భక్తులను ఇబ్బందులకు గురి చేయొద్దని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం లో కళ్యాణం సందర్భంగా అమ్మవారికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాలను పద్మశాలి సంఘం జయరాజ్ ఆధ్వర్యంలో మగ్గం పై తయారు చేసే పనులను ప్రారంభించారు. వస్త్రాల తయారీ కి ముందుకొచ్చిన వారిని ఆయన అభినందించారు. ముందుగా ఎల్లమ్మ అమ్మవారిని, పోచమ్మ అమ్మవార్లను

2లో

## ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయలేక చేతులెత్తేసింది..



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెన్నుపోటు పొడిచారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు ఇచ్చేవారు లేరని, తనను నమ్మేవారు లేరని.. సీఎం రేవంత్?రెడ్డి చేతులెత్తేశారని విమర్శించారు. ఇవాళ(ఆదివారం) ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. పరిపాలన చేతగాక, హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం? రాష్ట్రంలో చేతులెత్తేసిందని మండిపడ్డారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.కేసీఆర్‌ని వద్దనుకొని, సోనియాగాంధీ మాటలు, ఆరు గ్యారెంటీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్‌కి ఓటు వేస్తే.. గడిచిన ఏడాదిన్నరలో ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని తెలిపారు. త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ కుటుంబం చేతిలో పడి ఏ రకంగా నష్టపోయిందో మనకు తెలుసునని చెప్పారు. ధనిక రాష్ట్రంగా మొదలైన తెలంగాణ.. లక్షల కోట్ల అప్పులపాలైందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అవినీతి పాలనతో, దోపిడీ, కుంభకోణాలతో, అహంకారంతో తెలంగాణను దెబ్బతీశారో చూశామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పనిచేసిందని ధ్వజమెత్తారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి.తెలంగాణకు ఏకైక రక్ష బీజేపీ మాత్రమే..వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా.. మోదీ నాయకత్వంలో తెలంగాణలో

2లో




## రాబోయే రెండు రోజులు తెలంగాణలో వర్షాలు

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణలో రాబోయే కొన్ని రోజులు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ (%×వీణ%) హెచ్చరించింది. జూన్ 22 నుండి 25 వరకు రాష్ట్రంలో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.ఈ సమయంలో రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు మోతాదైన వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల హెచ్చరిక ఇప్పటివరకు లేదు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారలు పేర్కొన్నారు. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల కురుస్తాయని హెచ్చరిక లేనప్పటికీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.దేశంలోని దక్షిణ, మధ్య ప్రాంతాలలో చురుగ్గా ఉండే ద్రవిడ రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 26 నుండి వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని %×వీణ% వెల్లడించింది. అయితే, ప్రజలు స్థానిక వాతావరణ సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం



**1980లో అవార్డ్ ప్రకటించిన అనంతరం గోదావరి నదీ జలాల వివాద ట్రిబ్యునల్ మనుగడలో లేకుండా పోయింది. కృష్ణా నదీ జలాల వినియోగానికి కూడా గతంలోనే బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ ప్రకటించింది. కృష్ణా నదీ జలాల వినియోగానికి సంబంధించి వివాదాలు తలెత్తుతుండటంతో బ్రిజేష్ కుమార్ నేతృత్వంలో ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది.**

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేంద్ర ప్రభుత్వం (%జవత్‌తీుశ్రీ +శీజవతీఅఎవత్%) ఆలోచిస్తోంది. ఇందులో భాగంగానే తెరపైకి గోదావరి ట్రిబ్యునల్ వచ్చింది. ఇటీవల కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారులతో చర్చించారు. మహారాష్ట్ర ,తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో గోదావరీ నదీ పరివాహక ప్రాంతం ఉంది. గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధిత రాష్ట్రాలు ప్రణాళికలు వేసుకుంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వినియోగంపై వివాదాలు వస్తున్నాయి. తాజాగా గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌లకు ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ విషయంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. మరోవైపు గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్‌లకు చత్తీస్‌ఘడ్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రాల మధ్య వివాదాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతుండటం, ఫిర్యాదులు కూడా పెద్ద ఎత్తున వస్తోండటంతో ఏం చేయాలనే దానిపై కేంద్రప్రభుత్వం కసరత్తు

2లో




## రన్‌వేపై విమానం..

### ఆందోళనలో ప్రయాణికులు

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం కారణంగా అనుమతి రాకపోవడంతో హైదరాబాద్ నుంచి లండన్ వెళ్లవలసిన బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నిలిచి పోయింది. విమానం టేకాఫ్ కాకపోవడంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ప్రారంభమై 10 రోజులు అయింది. ఈ మరోవైపు ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సైతం

2లో

## హైదరాబాద్‌లో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు..

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**



నగరానికి అగ్నిప్రమాదాలు వరుసగా వెంటాడుతూనే ఉన్నాయి. వరుస అగ్నిప్రమా దాలు జరుగుతుండటంతో నగర వాసులు భయాందోళనకు గురవుతు న్నారు. తాజాగా భాగ్యనగరంలో రెండు వేర్వేరుచోట్ల అగ్ని ప్రమాదాలు జరిగాయి. సమాచారం అందుకున్న


2లో

## ఈటలకు కేంద్ర మంత్రి సంజయ్ కౌంటర్

**కరీంనగర్ - నేటి కేసరి ప్రతినిధి**

ఆ క్రమంలో ఈటల రాజేందర్‌కు బండి సంజయ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ స్టాండ్ ఒక్కటేనన్నారు.పార్టీ అధ్యక్షుడు అయితేనో కేంద్ర మంత్రిగా ఉంటేనో మా స్టాండ్ మారదని ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీలో ఉంటే.. బీజేపీ స్టాండే మాట్లాడాలి కానీ వ్యక్తిగతం అంటూ ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం అయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈటల రాజేందర్ అభిప్రాయానికి మేము పూర్తి భిన్నమని బండి సంజయ్ పేర్కొన్నారు. మేము ఊసరవెల్లి కాదన్నారు.కేబినెట్‌లో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారంటే.. ఎవరూ నమ్మరన్నారు. కేసీఆర్ కేబినెట్ మీటింగ్ అంతా

2లో



# ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలి



**-జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి**

**-రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**-ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి, -ఆయిల్ పామ్ పంట విస్తరణ కు కట్టుదిట్టమైన చర్యలు**

**-శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి**

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్, పని తీరు పై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**

**నేటి కేసరి జగిత్యాల ( వీర్ల కిషన్ రావు ) జూన్ 22**

ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్ తదితర శాఖల పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %డ% పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝా, సత్య ప్రసాద్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ, గంగుల కమలాకర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు. ఈ కార్యక్రమంలోమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా గత పాలకులు హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరి చేస్తూ ఆర్థికపరమైన వెసులుబాటు చేసుకొని పాలన సాగిస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలని, ఎక్కడా ఎటువంటి అవినీతి ఆస్కారం లేకుండా పాలన చేయాలని సూచించారు.జూలై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తక్కువ సరఫరా చేస్తుందని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని, అధికంగా వాడటం వల్ల భూమి సారం తగ్గిపోతుందని, భూమికి నష్టం జరుగుతుందని, దీని పై రైతులకు రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగు పై మరింత శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చిన రైతుల అనుభవాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలని అన్నారు.హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏ.ఈ.ఓ, ఏ.ఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారు.నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు.విద్యా శాఖ పై జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని, మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్కులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్%డ%బీ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, ఎక్కడైనా శిథిలావస్తలో పాఠశాలలు ఉంటే వెంటనే అక్కడి నుంచి తరలించాలని, వర్షా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించవద్దని అన్నారు.ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని, గతంలో జరిగిన అస్తవ్యస్థ పాలన ను సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుతం మన పై ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ లకు జిల్లా అధికారులు మాత్రమే ఆహ్వానించాలని, కింది స్థాయిలో ఫీల్డ్ అధికారులను డిస్టర్బ్ చేయవద్దని అన్నారు. జిల్లాల పరిధి తగ్గిపోయిందని కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పనిచేసే అవకాశం లభించిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పాలనపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు.ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, పెద్ద రైతులను గుర్తించి వారిచే ముందు కన్వెర్ట్ చేయాలని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా వ్యవసాయ సాగు జరగాలని అన్నారు. వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్, హార్టికల్చర్ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల మొదటి రోజులోనే పంపిణీ చేయాలని అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఐక్యంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెంచేందుకు కృషి చేయాలని తెలిపారుపారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని, ఎక్కడ అనర్హులకు ఇండ్లు రావద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని, ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెడుతున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని, రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని అన్నారు. వేములవాడ లో సూరమ్మ ప్రాజెక్టు, శ్రీపాద నారాయణ పురం ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ ప్రోత్సహించడం చాలా మంచి పరిణామమని అన్నారు. ప్రతి రైతుకు వరి పంట సాగు చేయడం వల్ల సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది, ఆయిల్ పామ్ పంటతో ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తేడా తెలిసేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. తాను వేసిన 48 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట నేడు చాలా బాగా దిగుబడి వస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు కట్టింగ్ కు నైపుణ్య శిక్షణ పెంచాలని, ఆయిల్ పామ్ కంపెనీలను స్థానికంగా చిగురు మామిడిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. కరీంనగర్లో గతంలో సీఎం స్పెషల్ ఫండ్ క్రింద 350 కోట్ల నిధులతో 120 రోడ్ల నిర్మాణ పనులు స్టార్ట్ చేశామని, గత ఏడాదిన్నర కాలంగా ఆ పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని, ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి మంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ రోడ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ వ్యవస్థ పని తీరు పర్యవేక్షించాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల జిల్లాలో అధిక మొత్తంలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, ఆయిల్ ఫామ్ పంటకు ధర పెంచేలా చూడాలని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పేదలకు త్వరితగతిన మంజూరు చేయాలని అన్నారు. విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మెట్టపల్లి హై స్కూల్ శిథిలావస్థలో ఉందని, పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం 80% పూర్తయిందని, దానిని వేగవంతంగా పూర్తి చేసి ఈ పిల్లలను ఆ భవనానికి తరలించాలని కోరారు.మెట్టపల్లి ప్రాంతంలో ఉర్దూ ప్రభుత్వ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్ధతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదని సూచించారు.సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని కోరారు.మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు చదవడం రాయడం, సామాన్య గణితం వంటి విద్యా ప్రమాణాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. వృత్తి విద్యా కోర్సుల ద్వారా యువతను ప్రయోజకులను చేసేందుకు తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ని స్థాపిస్తున్న విషయం గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో బడి మానేసిన పిల్లలకు దృష్టి పెట్టాలని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం వల్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద నారాయణ పురం రిజర్వాయర్ క్రింద 43 కోట్లు భూ సేకరణ కోసం పెండింగ్ ఉందని, వీటిని విడుదల చేస్తే చొప్పదండి, వేములవాడ ప్రాంతానికి ఉపయోగపడుతుందని అన్నారు. చొప్పదండి ప్రాంతంలో ఉన్న చేనేత కార్మికుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని, గంగాధర మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతనంగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నాణ్యతతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలలో అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణం నిర్వహించిన ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా శాఖ

**నేటి కేసరి జగిత్యాల జూన్ 22**



దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం. ఆయన జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్ల శ్యామ్ అధ్యక్షతన ఆదివారం ఉదయం 9.30 గం. లకు తెలంగాణ శక్తి పేపర్ ఎడిటర్ ఆనంతుల కాంతారావు తహసీల్ చౌరస్తాలోని డాక్టర్ బి ఆర్ . . అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పి%శీ%చారు. ఈ కార్యక్రమంలో కాంతారావు మాట్లాడుతూ అంబేద్కర్ చదువు అనే ఆయుధంతో ప్రపంచం మేధావిగా, గుర్తింపు పొందారు. బాల్యంలో పాఠశాలకు వెళ్ళడానికి అవకాశం లేకుండా అవమానాలకు గురైనా ఎప్పుడూ నిరాశ చెందకుండా కుటుంబాన్ని, తల్లిదండ్రులను త్యాగం చేసి సమాజంలో ఎక్కడ అన్యాయానికి గురవుతున్న వర్గాలు, స్త్రీలు, కార్మిక, సామాజిక వర్గాలను చైతన్య పరుస్తూ హక్కుల్ని సాధించుకునే స్ఫూర్తి రగిలించిన సామజిక విప్లవకారుడు అని కొనియాడారు. అంబేద్కర్ ద్వారానే నిమ్న వర్గాల హక్కులు దేశంలో రక్షించబడుతున్నాయని సూచించారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ జగిత్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ నారాయణ, ఏఈ అశోక్ రాజ్, తుమ్ వెంకటేష్, జవ్వాజి శంకర్, కంటే అంజయ్య, పల్లె రమేష్, గిద్దె శంకరయ్య, తోట జగన్, సంక మహేష్, కమలాకర్, గంగాధర్, దాసరి లచ్చయ్య, బోట్ల రత్నయ్య, తక్కళ్ల దేవయ్య, బక్కురు భోజన్, ప్రదీప్ అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ జగిత్యాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలి జగిత్యాల శాసనసభ్యులు

**నేటి కేసరి జగిత్యాల జూన్ 22:**



ఆదివారం రోజున కరీంనగర్ కలెక్టరేట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పాల్గొని జగిత్యాల్ నియోజకవర్గంలో సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటును ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ జగిత్యాల జిల్లాలో అధిక మొత్తంలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నా మన్నారు ఆయిల్ ఫామ్ పంటకు ధర పెంచేలా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి కాంగ్రెస్ డియన్ఏ లోనే లేదు..

**-పహల్గామ్ ఘటనలో సోనియా ఎందుకు మౌనంగా ఉంది.**

**-బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**నేటి కేసరి జగిత్యాల జూన్ 22:**



ఇరాన్, ఇజ్రాయిల్ కు జరుగుతున్న యుద్ధం విషయంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని దౌత్యపరమైన విషయంలో భారత్ విఫలం అయిందని సోనియా గాంధీ చేసిన ఆరోపణలు అర్ధరహితం అని బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. జమ్ము కాశ్మీర్ లోని పహల్గామ్ లో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదులు మీరు ముస్లింలా హిందువులా అని ప్యాంటు విప్పి నిర్ధారించుకున్న తర్వాత విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26 మంది హిందువులను పొట్టన పెట్టుకుంటే నోరు మెదపని సోనియా ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం గురించి ఇరాన్ పక్షాన మాట్లాడడం విడ్డురంగా ఉందని దేశభక్తి అనే అంశం కాంగ్రెస్ డిఎన్ఏ లోనే లేదని దుయ్యబట్టారు. 1948లో నెహ్రూ పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను పాకిస్తాన్ అప్పజెప్పారని 1962లో అక్సాయిచిన్ ప్రాంతాన్ని చైనాకు అప్పజెప్పితే ఇందిరా ప్రధానమంత్రి అయ్యాక 13వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని పాకిస్తాన్ కు అప్పజెప్పి కాంగ్రెస్ పార్టీకి నెహ్రూ కుటుంబానికి భారతదేశం పట్ల ఉన్న విద్వేషాన్ని చాటుకున్నారని అన్నారు. ఇటీవలే జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాకిస్థాన్ ను ప్రపంచంలో ఏకాకిని చేయడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తే భారత ప్రభుత్వం యొక్క త్రివిధ దళాల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వ ప్రయత్నం చేసిన ఫలించలేదని యుద్ధంలో భారత్ కు జరిగిన మాన, ప్రాణ,ఆర్థిక నష్టాన్ని తెలియజేయకుండా బిజెపి ప్రభుత్వం దాచిపెట్టిందని ట్రంపుకు భయపడి మోడీ కాల్పుల విరమణ చేశారని చౌకబారు విమర్శలు చేసి ఆబాసు పాలయ్యారని దీనికి ఉదాహరణ పాకిస్తాన్ ఉపప్రధాని,అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలే నిదర్శనం అని అన్నారు.ఇరాన్, ఇజ్రాయిల్ మధ్యలో జరుగుతున్న యుద్ధంలో భారత్ జోక్యం చేసుకోవాలని ఆరెండు దేశాలు కోరకున్న భారత్ ఇరాన్ తరపున జోక్యం చేసుకోవాలని సోనియా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాకిస్తాన్ ను ప్రేమించే నాయకులు రోహింగ్యాలకు భారత్ లో ఆశ్రయం కల్పించాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండడం సిగ్గుచేటన్నారు. అక్రమంగా పాకిస్థాన్ నుండి నక్సలైట్లకు రవాణా చేయబడిన ఆయుధాల గురించి కాంగ్రెస్ హయాంలో పురులియా ప్రాంతంలో అక్రమంగా జారివిడిచిన ఆయుధాల గురించి మాట్లాడకుండ కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని కోరడం దేశద్రోహపు శక్తులను ప్రోత్సహించడమేనని అన్నారు. దేశంలో తీవ్రవాదం,నక్సలిజం పెరిగిపోవడానికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఉదాసీనత పరిపాలననే కారణం అని తెలిపారు. 2047 కల్ల వికసిత భారత్ కావాలంటే టెర్రరిజాన్ని, నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని అన్నారు.దౌత్యపరంగా ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం వల్లే భారత్ అన్ని రంగాల్లో రాణిస్తున్న విషయం తెలుసుకోవాలని అన్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

**సిద్దిపేట నేటి కేసరి 22**




సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, ఇందిరమ్మ కమిటీ ద్వారా అర్హుల పేర్లు చర్చించలేదు, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, నిజమైన అర్హులకు ఇల్లు పట్టాలు లీస్టుల పేరు రాలేదు. ఇందిరమ్మ కమిటీలో ఉన్న నాయకులు అనర్హులైన వారికి, వారికి నచ్చిన వాళ్ళకి ఇవ్వడం జరిగింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లులు ఇలా వాళ్ళ పార్టీల నాయకులకు,సహకరించే వాళ్లకే ఇస్తున్నారు. నిజమైన అర్హులకు ఇవ్వడం లేదు.ఎలక్షన్ రానున్నాయని ముందుగా గుర్తుకొచ్చేది ఇల్లు లేని నిరుపేదకు ఇవ్వకుండా ఇష్టానుసారంగా,ప్రభుత్వ అధికారులు సర్వే పూర్తిగా చేయకుండా లిస్టు చేయడం సరికాదు సర్వే కాకుండా కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన పేర్లు పంపిణీ చేశారు.తక్షణమే నిరుపేదలైన పెద్ద కుటుంబాలకు లిస్ట్ లో నుంచి పేర్లు తొలగించిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణీ చేయాలి. తెలంగాణ దళిత పరిరక్ష సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ దళిత పరిరక్షణ సమితి నంగునూరు మండలం అధ్యక్షుడు సుండు. పరుశరాములు అన్నారు.

## జగిత్యాల రజక సంఘం అధ్యక్షుడిగా గుండారపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్



**నేటి కేసరి జగిత్యాల జూన్ 22:**

జగిత్యాల జిల్లా కేంద్రం లో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా గుండారపు రవీందర్, ఉపాధ్యక్షుడిగా మరిపెల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా సట్ట శ్రీనివాస్, కోశాధికారిగా మతులపురం మహేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన పదవులు చేపట్టిన వారికి సంఘ సభ్యులు, నాయకులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో సంఘ నాయకులు, సీనియర్ సభ్యులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమం దిశగా కలిసికట్టుగా పని చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

# ఫోన్ ట్రాప్‌లో పడేదెవరో..?

తెలంగాణలో చోటుచేసుకున్న టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాక రేపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీనిపై దర్యాప్తు చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉప ఎన్నిక అయినా, సాధారణ ఎన్నికలైనా ప్రత్యర్థులను కట్టడి చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా వాడుకుంది. ఫోన్లు దొంగచాటుగా వినడం తీవ్ర నేరమన్న విషయం మరచి విచ్చలవిడిగా వందల మంది ఫోన్ సంభాషణలను విన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందినవారు కూడా బాధితులుగా మిగిలారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే కేసీఆర్ ఒకప్పుడు హరీశ్‌రావ్, ఈటల రాజేందర్‌లను పక్కన పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించడానికి కూడా కేసీఆర్ ఈ అస్త్రాన్నే ఎంచుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా 2019 ఎన్నికల్లో ఆయనకు హైదరాబాద్ నుంచి నిధులు అందకుండా కట్టడి చేశారు. షర్మిల ఫోన్లతో పాటు ఆమె అనుయాయుల ఫోన్లను ట్యాప్ చేసి తన ఆప్త మిత్రుడైన జగన్‌రెడ్డికి ఆ వివరాలు అందించారు. దీంతో ఆ ఇరువురి మధ్య ఏర్పడిన బంధం ఫెవికాల్ కంటే దృఢమైనదని రుజువైంది. రక్తసంబంధం కంటే కేసీఆర్%–%జగన్ మధ్య బంధమే బలమైనదని షర్మిల సైతం వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడటం ద్వారా ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇరికించిన కేసీఆర్.. అప్పటి నుంచే ట్యాపింగ్ రుచి మరిగారు. ఇందుకోసం ప్రభాకరరావు, రాధాకిషన్‌రావు వంటి అధికారులను వాడుకున్నారు. పాపం పండుతుంది అంటారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పాపం పండుతోంది. ఈ వ్యవహారంలో దర్యాప్తు సజావుగా పూర్తయితే ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి కూడా ఇరుక్కుపోతారు. రికార్డు చేసిన తన వాయిస్‌ను తన చిన్నాన్న వైవీ సుబ్బారెడ్డి తనకే వినిపించారని షర్మిల చెప్పుకొచ్చారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి కోసం కేసీఆర్ ట్యాపింగ్ చేయించారని అర్థమవుతోంది. టెలిఫోన్ ట్యాపింగ్ అనేది ఇప్పుడు సర్వసాధారణం అయిపోయింది. అందుకే ప్రజలు కూడా దీన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు. అయితే తెలంగాణలో హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేయించడం ద్వారా కేసీఆర్ ప్రభుత్వం సరికొత్త రికార్డులు సృష్టించింది.'దొంగ చెవుల'కు చెక్!.. మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా వ్యక్తిగత గోప్యత మౌలిక హక్కు. ఇప్పుడు ప్రభుత్వాలే ఈ హక్కును హరిస్తున్నాయి. నియమ నిబంధనలు పాటించకుండా ఫోన్ ట్యాపింగ్ చేయడం తీవ్ర నేరంగా ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం పేర్కొంటోంది. ప్రజల భద్రత, అంతర్గత శాంతిభద్రతలు వంటి కారణాలతో ఈ చట్టం ద్వారా ఫోన్లు ట్యాప్ చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమించింది. కాల క్రమంలో అధికారంలో ఉన్నవాళ్లు రాజకీయ ప్రత్యర్థుల కదలికలు, వ్యూహాలు తెలుసుకోవడానికి ట్యాపింగ్ చేయించారు. ఈ క్రమంలోనే 1988లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న రామకృష్ణ హెగ్డేపై తమ రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాప్ చేయించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇందులో నిజం ఉండటంతో రామకృష్ణ హెగ్డే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. నీరా రాడియా టేపుల వ్యవహారం కూడా సంచలనం అయింది. ఈ నేపథ్యంలోనే టెలిఫోన్ ట్యాపింగ్ అనేది వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. హోం శాఖ కార్యదర్శి అనుమతితోనే ట్యాపింగ్ జరగాలని, ట్యాపింగ్ ఆర్డర్‌కు రివ్యూ కమిటీ ఆమోదం కూడా ఉండాలని, ట్యాపింగ్ 60 రోజులకు మించి చేయకూడదని, రికార్డులు సక్రమంగా ఉండాలని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టంచేసింది. చట్టపరంగా ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించే అధికారం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కొద్ది సంస్థలకు మాత్రమే ఉంది. ఇంటెలిజెన్స్ బ్యూరో, రా, సీబీఐ, ఎన్ఐఏ, ఐటీ, ఢిల్లీ పోలీస్ కమిషనర్ తదితరులకే అధికారం ఉంది. రాష్ట్ర స్థాయిలో ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి. తెలంగాణలో జరిగిన ట్యాపింగ్ విషయానికి వస్తే ఇక్కడ నియమ నిబంధనలను తుంగలో తొక్కారు. నక్సలైట్ల పేరిట ఎవరి ఫోన్లనుబడితే వారి ఫోన్లను ట్యాప్ చేశారు. డీజీపీ స్థాయి అధికారి సైతం స్వేచ్ఛగా ఫోన్లో మాట్లాడలేని పరిస్థితి కల్పించారు. జగన్ పాలనలో కూడా ఇలాగే సాగింది. సొంత పార్టీలకు చెందిన కీలక నాయకులపై కూడా నిఘా పెట్టించారు.

ప్రస్తుత కేసులో విచారణ ఎదుర్కొంటున్న ప్రభాకరరావు అనే రిటైర్డ్ అధికారి సిట్ అధికారులకు సహకరించడం లేదు. అయితే ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతించిన అధికారులు ఎవరు? వారి ముందుకు వచ్చిన అభ్యర్థనలు ఎన్ని? ఎవరెవరి ఫోన్లు ట్యాప్ అయ్యాయి? వంటి అంశాలను ట్యాపింగ్‌కు అనుమతించిన అధికారుల నుంచి సమాచారం సేకరిస్తే ఈ కేసు ఒక కొలిక్కి వస్తుంది. ఒకే సమయంలో, అది కూడా ఎన్నికలకు ముందు అన్ని వందల ఫోన్లు ట్యాప్ చేయడానికి ఎలా అనుమతించారు? కనీస అనుమానం రాలేదా? తమ ఆమోదానికి పంపిన జాబితాలో ఉన్న నంబర్లు ఎవరివని కనీసం ఆరాతీశారా? అని సంబంధిత అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబడితే తెర వెనుక శక్తులు బయటకు రాకతప్పదు. పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను అనధికారికంగా తెప్పించుకొని విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపించాయి. ముఖ్యమంత్రుల ఆదేశాలు లేకుండా రాజకీయ నాయకుల ఫోన్లను అధికారులు ట్యాప్ చేయరు. వందలకొద్దీ ఫోన్లను ట్యాప్ చేయడం వల్ల కింది స్థాయి అధికారులు పనిలో పనిగా తమకు గిట్టని వారి ఫోన్లను కూడా దొంగచాటుగా విన్నారు. ముంబైలో ఒక కేసుకు సంబంధించి ఫోన్ ట్యాపింగ్ చేయించారు. అయితే ఆ పనికి నియమితులైన ఆపరేటర్, తనకు ఇష్టమైన ఒక హీరోయిన్ ఫోన్‌ను ప్రతిరోజూ దొంగచాటుగా వినేవాడు. ఉన్నతాధికారుల తనిఖీలో ఇది బయటపడింది. ఈ లెక్కన ట్యాపింగ్ అనేది ఏ స్థాయిలోనైనా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం జరిపిస్తున్న దర్యాప్తులో కేసీఆర్ పాత్రకు సంబంధించిన ఆధారాలు లభిస్తాయా లేదా అన్నది వేచి చూడాలి. ఆధారాలు లభిస్తే రాజకీయంగా కేసీఆర్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవకాశం లభిస్తుంది. కేసీఆర్ ఇరుక్కుంటే జగన్‌రెడ్డి కూడా ఇరుక్కొనే అవకాశం లేకపోలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నందున ప్రజల వ్యక్తిగత గోప్యత హక్కును పరిరక్షించాలంటే నిబంధనలను మరింత కఠినతరం చేయాలి. ట్యాపింగ్‌కు జ్యుడీషియల్ అనుమతి తప్పనిసరి చేయాలి. హోం శాఖ కార్యదర్శి అనుమతికి ముందు హైకోర్టులోని సీనియర్ న్యాయమూర్తి అనుమతి పొందడం తప్పనిసరి చేయాలి. ఆ తర్వాత కూడా కింది స్థాయి అధికారులకు వదిలిపెట్టకుండా మాజీ న్యాయమూర్తులు, సాంకేతిక నిపుణులు, పార్లమెంటు సభ్యులతో పర్యవేక్షణకు కమిటీని ఏర్పాటు చేయాలి. ఈ కమిటీ కూడా సుప్రీంకోర్టు పర్యవేక్షణలోనే ఉండాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి ట్యాపింగ్ ఆదేశాలపై సమీక్ష జరపాలి. పౌర హక్కులకు భంగం కలిగితే నష్టపరిహారం చెల్లించే నిబంధన విధించాలి. అమెరికాలో ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వేలెన్స్ చట్టం ప్రకారం ట్యాపింగ్ కోసం ప్రత్యేక న్యాయమూర్తుల అనుమతి తప్పనిసరి. ఇంగ్లండ్‌లో మంత్రి మండలి ఆమోదం తర్వాత ఒక సీనియర్ న్యాయమూర్తి కూడా ఆమోదముద్ర వేయాలి. జర్మనీలో పార్లమెంటరీ పర్యవేక్షణ కమిటీ అనుమతి తప్పనిసరి. చట్టాలను కఠినతరం చేయని పక్షంలో ప్రభుత్వాలే కాకుండా ప్రైవేటు వ్యక్తులు కూడా పెగాసస్ సాఫ్ట్‌వేర్ సమకూర్చుకొని వ్యాపార ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేసే ప్రమాదం ఉంది. తెలుగునాట కొంత మంది ప్రైవేటు వ్యక్తుల వద్ద ఇలాంటి ఎక్విప్‌మెంట్ ఉందన్న ప్రచారం ఉంది. ఇజ్రాయెల్‌కు చెందిన సంస్థ సరఫరా చేసిన పరికరాల్లో మూడు నాలుగు ప్రైవేటు వ్యక్తుల వద్దే ఉన్నాయట. వ్యాపార ప్రత్యర్థుల ఎత్తుగడలను ముందుగానే తెలుసుకోవడానికి కొంత మంది వ్యాపార దిగ్గజాలు ఇలాంటి అనైతిక పద్ధతులకు పాల్పడుతున్నారట. ఈ నేపథ్యంలో పౌరుల వ్యక్తిగత గోప్యత హక్కు భద్రంగా ఉండాలంటే పౌర సమాజం కూడా ఆ దిశగా ఉద్యమించాలి. పాలకులు ట్యాపింగ్ రుచి మరిగినందున వారిని కట్టడి చేయాలంటే ప్రజలే ఉద్యమించాలి!

'నరుకుడు' నైజం!.. ఇక, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు ఆయనకు వత్తాసు పలుకుతున్న వారిని ఎలా అర్థం చేసుకోవాలి? తాను అధికారం కోల్పోవలసి వస్తుందని కలలో కూడా ఊహించని జగన్‌రెడ్డి ఇప్పుడు కరుణామయుడి ముసుగు తొలగించి తనలోని వికృత మనస్తత్వాన్ని ప్రదర్శించడానికి ఏ మాత్రం మొహమాటపడటం లేదు. అయితే ఆయనలోని ఉక్రోషం రాజకీయంగా మేలు చేస్తుందా? కీడు చేస్తుందా? అన్నది చెప్పలేని పరిస్థితి. గత ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుందని కోటిన్నర వరకు పందెం కాసి నష్టపోయిన నాగమల్లేశ్వరరావు అనే కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జగన్‌రెడ్డి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. జగన్ హయాంలో నియమితులైన పోలీసు అధికారులే అప్పుడు స్థానికంగా పనిచేస్తున్నారు.

-ఎడిటర్

# ఆయన కనుసైగల్లోనే కదులుతున్న ఫైళ్లు?



**ఆంధ్రా క్యాడర్ రిటైర్డ్ ఐఏఎస్‌కు తెలంగాణ సీఎంవో స్టీరింగ్ పోస్టు!**
**బాబు చెప్పిన వారికే 'మూసీ' కాంట్రాక్టు**
**ఊరూపేరూ లేని ఉర్సాతో ఒప్పందం**
**పీసీబీ అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా ఏపీకి చెందిన జస్టిస్ సాంబశివరావు**
**నీటి సలహాదారు పోస్టూ ఆంధ్ర ఐఏఎస్‌కే**
**మరొకరు మానవ హకుల కమిషన్ మెంబర్**

హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి


పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే తెలంగాణ రాష్ట్ర పరిపాలన సాగుతున్నదా? అమరావతిలో ఉండి ఆయన కన్ను గీటితేనే హైదరాబాద్ సెక్రటేరియట్‌లో ఫైళు కదులుతున్నాయా? ఓ అధికారికి కీలక బాధ్యతలు కట్టబెట్టడం వెనుక పొరుగు రాష్ట్రం నేత హస్తం ఉన్నదా? ఆయన ముందుచూపుతోనే ఆంధ్రలోని రిటైర్డ్ ఐఏఎస్‌లను వ్యూహాత్మకంగా తెలంగాణలో కీలక పోస్టుల్లోకి చొప్పిస్తున్నారా? తెలంగాణ సీఎంవో పూర్తిగా ఆ.. బాబు చేతుల్లోకి వెళ్లిపోయినట్టేనా? తెలంగాణ భవిష్యత్తు నిర్ణయాలు ఇకపై అమరావతిలోనే ఖరారవుతాయా? ఉర్సా కంపెనీతో వేల కోట్ల ఒప్పందం, గోడి ఇండియా గోడ కంపెనీతో ఒ ప్పందం వెనుక ఆయన ఆదేశాలే ఉన్నాయా? మూసీ రివర్‌ఫ్రంట్ పనులకు మెయిన్‌హార్ట్‌ను పంపింది ఆయనేనా? అంటే అన్ని ప్రశ్నలకు 'అవును' అనే సమాధానమే వినిపిస్తున్నది. చక్రం తిప్పటంలో సిద్ధహస్తుడిగా పేరున్న పొరుగు రాష్ట్ర సీఎం తెలంగాణ పరిపాలనలో చక్రం తిప్పుతున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మన గుట్టు పొరుగు రాష్ట్రానికి..తెలంగాణలో తెలివిగల అధికారులే లేరన్నట్టు ఇక్కడి కీలక పదవుల్లో అత్యధికం ఏపీ మూలాలున్న వ్యక్తులకు అప్పగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ వచ్చిన కొత్తలో కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా కోసం ఏపీ తరఫున కొట్లాడిన ఐఏఎస్ అధికారి ఆదిత్యనాథ్‌దాస్‌ను తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారుగా నియమించారు. కీలక నిర్ణయాలతో పరిపాలనను పరుగులు పెట్టించే సీఎం ముఖ్యకార్యదర్శి పోస్టును తాజాగా వీఆర్ఎస్ తీసుకున్న ఆంధ్ర క్యాడర్ ఐఏఎస్‌కు అప్పగించారు. దీంతో తెలంగాణ పరిపాలన గుట్టంతా రాచమార్గంలో ఆంధ్రా పాలకుల చేతుల్లోకి వెళ్లిపోయిందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పోలీస్ కైంప్లెంట్ అథారిటీ చైర్మన్‌గా ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ శివశంకర్‌రావును నియమించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలంలోని సాకుర్రు గ్రామం. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అప్పిలేట్ అథారిటీ చైర్మన్‌గా ఏపీకి చెందిన జస్టిస్ సాంబశివరావును నియమించారు. రాష్ట్ర మానవ హకుల కమిషన్ సభ్యుడిగా ఆంధ్ర మూలాలున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ బీ కిశోర్‌ను నియమించారు. కీలక పదవులు అన్నీ ఆంధ్ర అధికారులతో నింపటంతో తెలంగాణ ప్రభుత్వ జీవోలు, ప్రయోజనాలు, పథకాల రహస్యం, ప్రభుత్వ వ్యూ హాలు అంతా ఆంధ్రా పాలకుల చేతిలో పెట్టినట్టు అయిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

నిండాముంచినోడి చేతికే నీళ్ల బాధ్యతలు.. %కీలకమైన జలవనరుల్లో వాటా కోసం ఆంధ్రతో మనకు నిత్యం ఘర్షణ జరుగుతున్నది. ప్రధానంగా కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా కోసం న్యాయస్థానాల్లో పోరాటం కొనసాగుతున్నది. గోదావరి జలాల్లో వాటాల మీద కూడా ఇదే తరహా వివాదాలు నడుస్తున్నాయి. ఇలాంటి సంక్లిష్ట సమయంలో పొరుగు రాష్ట్రం ఎత్తులకు జిత్తులకు అందకుండా ఎన్నో వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచించాల్సి ఉంటుంది. కానీ జల రంగానికి సంబంధించిన కీలకమైన పోస్టులో, శాసన నిర్ణయాలు తీసుకొనే మరో కీలక పోస్టులో కూడా పొరుగురాష్ట్ర ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందిన విశ్రాంత ఐఏఎస్ అధికారులనే నియమించారు. గోదావరి పరివాహకంలోని 7ముంపు మండలాలను ఆంధ్రలో కలిపిన ఆలోచన ఆయనదేనని అప్పట్లో ప్రచారం జరిగింది. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కింద కేవలం 299 టీఎంసీలు రావటానికి ఆదిత్యనాథ్‌దాస్ వ్యూహమే కారణం అన్న ఆరోపణలున్నాయి. కృష్ణా పరివాహకంలో 68.5 శాతం బేసిన్ ఉన్న తెలంగాణకు 299 టీఎంసీలు, 31.5 శాతం మాత్రమే బేసిన్ ఉన్న ఆంధ్రకు 512 టీఎంసీల నీళ్లను కేటాయించటంలో కీలకంగా వ్యవహరించినది కూడా ఆ యనేనన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఆయనకే తెలంగాణ జలాల బాధ్యతను అప్పగించటంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

షెడ్యూల్ ఆస్తులు ఏం కావాలి?.. ప్రభుత్వ ఆధీనంలోని రోడ్డు రవాణా సంస్థ ఆస్తులపై ఆంధ్ర ప్రభుత్వం పేచీలు పెడుతున్నది. హైదరాబాద్‌లో ఉన్న ఆర్టీసీ ఆస్తుల్లో వాటా కావాలని అడుగుతున్నది. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏపీఎస్ఆర్టీసీ డిమాండ్‌ను నిరాకరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం హైదరాబాద్ రాజధాని నగరం పూర్తిగా తెలంగాణకు చెందుతుంది. షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో జాబితా చేసిన వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన, అనేక అంశాలపై ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదు. 89 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు 9వ షెడ్యూల్‌లో జాబితా చేశారు. వాటిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కంపెనీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. ˇదో షెడ్యూల్‌లో ఏపీ స్టేట్ కో–ఆపరేటివ్ యూనియన్, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఏపీ ఫారెస్ట్ అకాడమీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి 107 శిక్షణా సంస్థలు ఉన్నాయి. అయితే చంద్రబాబు పంపిన అధికారులు తెలంగాణ ప్రయోజనాల కోసం ఏమేరకు పనిచేస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.'మెయిన్‌హార్ట్'కు అక్కడి నుంచే బీజం%ొ%ఉగ్రవాదులను ఎగదోస్తూ పకలో బల్లెంలా మారిన పాకిస్థాన్‌తో ఇప్పుడా.. ఇంకాసేపటికా యుద్ధం అన్నట్టు పరిస్థితులు ఉన్నాయి. ఇక పాకిస్థాన్‌తో దోస్తీ చేస్తున్న చైనా అవకాశం ఉన్నప్పుడల్లా విషాన్ని కుక్కుతున్నది. భారతదేశ అస్థిత్వానికి ప్రమాదకరంగా మారిన ఈ రెండు దేశాలతో చం ద్రబాబు తెలంగాణకు బంధం కలిపినట్టు తెలుస్తున్నది. సీఎం రేవంత్ సరారు తీసుకొచ్చిన 'మూసీ రివర్‌ఫ్రంట్' ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధుల్లో మెజార్టీ భాగాన్ని చైనా కేంద్రంగా పనిచేస్తున్న న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు సమకూర్చనున్నట్టు విశ్వసనీయంగా సమాచారం. ఈ బ్యాంకు డైరెక్టర్ జనరల్ డీ జగదీశ పాండ్యన్, సీఎం రేవంత్‌రెడ్డిని గత ఏడాది ఫిబ్రవరిలో సచివాలయంలో కలిశారు. మూసీ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని హామీనిచ్చారు. ఈ పాండ్యన్ ఏపీ సీఎంకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్‌కు మంచి స్నేహితుడట. ఈ ఈశ్వరన్ సలహా మేరకు, చంద్రబాబు సూచనలతో పాండ్యన్ రేవంత్‌రెడ్డితో సమావేశమైనట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. అదే పాండ్యన్ గత ఏడాది జూలై 26న ఏపీ సీఎంతో కూడా సమావేశమై అమరావతి అభివృద్ధి గురించి మాట్లాడటం గమనార్హం. ఆయన సిఫారసు మేరకే మెయిన్‌హార్ట్‌కు మూసీ సుందరీకరణ పనులు అప్పగించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మెయిన్‌హార్ట్ కంపెనీకి పాకిస్థాన్ మూలాలున్నాయి. అయితే చంద్రబాబు సిఫారసు మేరకే ఊరు పేరు లేని ఉర్సా అనే కంపెనీతో మన ప్రభుత్వం రూ.5000 కోట్లతో ఒప్పందం చేసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

# పాక్‌పై ఆర్థిక దిగ్బంధం!

**ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టేందుకు భారత్ ప్లాన్**
**పాక్‌ను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో తిరిగి చేర్చడంపై చర్చలు**
**రుణాలు ఇవ్వకుండా ఆర్థిక సంస్థలపై ఒత్తిడికి వ్యూహం**



పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఆంక్షలు విధించడమే కాకుండా దాయాది దేశాన్ని ఆర్థికపరమైన చక్రవ్యూహంలో బంధించాలని భారత్ యోచిస్తోంది. సీమాంతర ఉగ్రవాదానికి పాల్పడే దేశాలపై ఆర్థికపరమైన ఆంక్షలను విధించే లక్ష్యంతో ఏర్పడిన ఆర్థిక కార్యాచరణ టాస్క్ ఫోర్స్(ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్టులో పాకిస్థాన్‌ను తిరిగి చేర్చాలని ఒత్తిడి తీసుకురావాలని భారత్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌పై రెండు రకాలుగా ఆర్థికపరమైన ప్రతీకార చర్యలు చేపట్టాలని భారత్ యోచిస్తోంది. అందులో మొదటిది పాకిస్థాన్‌ను మళ్లీ ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేర్చించేలా లాబీ చేయడం. దేశంలోని ఉగ్రవాద గ్రూపులకు సరిహద్దుల అవతల నుంచి అందుతున్న ఆర్థిక సహాయాన్ని అడ్డుకోవాలన్న విస్తృతమైన వ్యూహంలో భాగంగా ఈ చర్య చేపట్టాలన్నది భారత్ ఆలోచన. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో పాక్‌ను చేర్చాలన్న డిమాండును ముందుకు తీసుకెళ్లాలంటే తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వంలో చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పాకిస్థాన్ గతంలో 2018 జూన్ నుంచి 2022 అక్టోబర్ వరకు ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో ఉంది. గతంలో ఈ లిస్టులో ఉన్న రోజుల్లో దేశంలోకి అక్రమ నిధుల ప్రవాహం తగ్గిందని భారత్ వాదిస్తోంది. ఇక రెండో చర్య పాకిస్థాన్‌కు రుణాలు అందచేస్తున్న బహుళ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవడం. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు, ఆసియన్ అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ)తోసహా ప్రధాన ఆర్థిక సంస్థలతో బహిరంగ చర్చలు ప్రారంభించాలని భారత్ భావిస్తున్నట్లు ఓ సీనియర్ ప్రభుత్వ అధికారి తెలిపారు. రుణ పునఃసమీక్షకు వినతి ... పాకిస్థాన్‌కు అందచేస్తున్న ఆర్థిక సహాయాన్ని పునఃసమీక్షించాలని ఆయా ఆర్థిక సంస్థలను కోరాలని భారత్ భావిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అడ్డుకోవడంలో ఘోరంగా విఫలమైనప్పటికీ పాకిస్థాన్‌కు అభివృద్ధి సాయం కొనసాగడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేయనున్నట్లు ఆ అధికారి చెప్పారు.దరుణం అందకుండా ఒత్తిడి.. ఆర్థికంగా దివాలా తీసిన పాకిస్థాన్‌కు తిరిగి పట్టాలెక్కించడానికి ఐఎంఎఫ్ 700 కోట్ల డాలర్ల(భారతీయ కరెన్సీలో రూ.59,026 కోట్లు) రుణాన్ని అందచేస్తోంది. 2024 సెప్టెంబర్‌లో విడుదలైన ఈ రుణం విడతల వారీగా పాక్ అభివృద్ధి కోసం విడుదల చేస్తోంది. పాకిస్థాన్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి 1958 నుంచి ఇప్పటివరకు 24 సార్లు ఐఎంఎఫ్ రుణం అందచేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని నిరంతరాయంగా పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఈ తరహా ఆర్థిక సహాయం అందచేయడంలోని విశ్వసనీయతను, దూరదృష్టిని భారత్ ప్రశ్నించే అవకాశం ఉంది.ఇది గాక 4,340 కోట్ల డాలర్ల(రూ.1.13 లక్షల కోట్లు) రుణాన్ని 764 పబ్లిక్‌సెక్టార్ రుణాలు, గ్రాంట్ల కింద పాకిస్థాన్‌కు అందచేయడానికి ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ముందుకువచ్చింది. వీటితోపాటు 365 ప్రాజెక్టుల కోసం 4,970 కోట్ల డాలర్ల రుణాన్ని(రూ.4.19 లక్షల కోట్లు) అందచేస్తామని ప్రపంచ బ్యాంకు పాకిస్థాన్‌కు వాగ్దానం చేసింది. ఈ ఆర్థిక సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి పాకిస్థాన్‌కు రుణాలు ఇవ్వకుండా అడ్డుకోవాలని భారత్ యోచిస్తున్నట్లు ఆ అధికారి తెలిపారు.

# 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్..

**మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే..**



హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి

మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. డ్రైవింగ్ చేస్తూ దొరికిన మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ తప్పనిసరి అంటున్నారు. అంతేకాకుండా..భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు. 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ప్రజలకు,యువకులకు డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం

-గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

-మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత, -మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు

-డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం

-ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు

**సిద్దిపేట నేటి కేసరి 22**




సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవ యవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గంలో పలు సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన కోరుట్ల శాసనసభ్యులు



**నేటి కేసరి జగిత్యాల జూన్ 22:**

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ నేతృత్వం లో నిర్వహించినటువంటి సమీక్ష సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని కోరుట్ల నియోజకవర్గం లోని సమస్యలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరియా కొరత ఉందని రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో మొదలు పెట్టినటువంటి పాఠశాలల పనులను వెంటనే పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు.. కొన్ని రోజుల క్రితం కోరుట్లలోని గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ తో మరణించిన అల్వాల వినోద్ భార్య శైలజ కి ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరారు.మెట్ పల్లి గవర్నమెంట్ హై స్కూల్ శిథిలా వ్యవస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించగా..మంత్రి వెంటనే కలెక్టర్ కి తెలియజేస్తూ మెట్టుపల్లిపాఠశాల లో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ కు ఆదేశించారు. మెట్ పల్లి లో మొదలు పెట్టినటువంటి ఉర్దూ మీడియం హై స్కూల్ అసంపూర్తిగా ఉన్నందువల్ల దానికి కావలసినటువంటి తగు నిధులు మంజూరు చేసి వెంటనే ఆ భవనం పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.మెట్ పల్లి ప్రభుత్వజూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల్లో అదనపు తరగతి గదులు , టాయిలెట్స్ నిర్మాణం చేయించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమస్యల సాధనకై...

-రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

-వరంగల్ రీజియన్ అధ్యక్షులు వేణు, కార్యదర్శి సాంబయ్య పిలుపు

**నర్సంపేట, నేటి కేసరి, జూన్ 24:**



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం హనుమకొండలో జరుగుతున్న ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సమస్యల సాధనకు అధిక సంఖ్యలో ఆర్టీసీలో పని చేస్తున్న బీసీ బిడ్డల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఈనెల జూన్ 24 మంగళవారం రోజున హైదరాబాద్ లో జరుగు ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభకు ఆర్టీసీ కార్మికులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, కార్యదర్శి మాదారపు సాంబయ్య పిలుపునిచ్చారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభకు సంభందించిన పోస్టర్లను వరంగల్ -1,2 డిపో ప్రధాన ద్వారాల వద్ద ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ప్రజా రవాణా ఆర్టీసీ సంస్థలో అధిక సంఖ్యలో పని చేస్తున్న బీసీ బిడ్డలైనటువంటి పురుష, మహిళా ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే 24 జూన్ మంగళవారం బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగే 8వ, రాష్ట్ర మహాసభకు తండోపతండాలుగా హాజరై ఆర్టీసీ బీసీ సత్తా చాటాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, 1 డిపో అధ్యక్షులు దుంపేటి యాదగిరి, డిపో సెక్రటరీ పోతరాజు రమేష్, వరంగల్-2 డిపో కిరణ్, శ్రీధర్ తో పాటు ఆర్టీసీ బీసీ ఉద్యోగస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకదాని వెంట మరొకటి నెమ్మదిగా వస్తున్న కార్లు.. ఆపి తనిఖీ చేయగా బయటపడ్డ భాగోతం!



**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

అక్రమంగా డ్రగ్స్ తరలిస్తున్న ఓ ముఠాను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి సుమారు 425 కిలోల క్లోరల్ హైడ్రేట్, 1.115 కిలోల అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. నిందితులు మహారాష్ట్రలో డ్రగ్స్ తయారీ చేసి తెలంగాణలో తాటికల్లు అమ్మకదారులకు విక్రస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారిలో ఒకరు నిజామాబాద్‌కు చెందిన వారు కాగా నలుగురు కరీంనగర్ వాసులు ఉన్నారు. మాదక ద్రవ్య నియంత్రణ శాఖ, ఎక్సైజ్ శాఖ పోలీసుల నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో ప్రమాదకర డ్రగ్స్ తరలిస్తోన్న ఐదుగురు నిందితులు అరెస్ట్ అయ్యారు. నిర్మల్ జిల్లా వద్ద నేషనల్ హైవేపై పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు కార్లలో ప్రమాదకర డ్రగ్స్ లభించాయి. దీంతో డ్రగ్స్ తరలిస్తున్న ఐదుగురి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 425 కిలోల క్లోరల్ హైడ్రేట్, 1.115 కిలోల అల్ప్రాజోలం, రెండు ఎర్టిగా కార్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మొత్తం డ్రగ్స్ విలువ రూ. 52 లక్షలుగా ఉండొచ్చని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో డ్రైవర్ బసపల్లి రామ గౌడ్ (45) నిజామాబాద్‌కు చెందినవాడు కాగా.. మిగిలిన నలుగురు బుర్ర రమేష్ (36), కొట్టగిరి రాజం (59), ఎల్లందుల శ్రీనివాస్ (44), బుర్ర రాజశేఖర్ (34) కరీంనగర్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరంతా తాటికల్లు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తారని పోలీసులు తెలిపారు. కాగా వీరంగా మహారాష్ట్రలోని థానే జిల్లా నింబవాలి గ్రామంలో రహస్యంగా మాదక ద్రవ్యాలను తయారు చేసి.. తెలంగాణలో తాటికల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. క్లోరల్ హైడ్రేట్, అల్ప్రాజోలం వంటి ప్రమాదకర డ్రగ్స్‌ను ఉపయోగించి నకిలీ తాటికల్లు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించడమే వీళ్ల వ్యాపారం అని పోలీసులు తెలిపారు. అయితే నిజామాబాద్‌కు చెందిన రామ గౌడ్ అనే వ్యక్తి 2024 జనవరిలోనూ ఇదే తరహా డ్రగ్స్ సరఫరా చేస్తూ అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లాడని%ొ% జైలు నుండి విడుదలైన తర్వాత అతను కొత్తగా గ్యాంగ్ ఏర్పాటు చేసి.. మరోసారి తన దందాను కొనసాగిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఈ గ్యాంగ్ సరఫరా చేసే క్లోరల్ హైడ్రేట్‌ను నిద్రలేమి, ఆందోళన తగ్గించడానికి ఉపయోగిస్తారు. అల్ప్రాజోలం అత్యంత ప్రమాదకరమైన మాదకద్రవ్యం. దీన్ని ఎక్కువగా వాడితే కిడ్నీ, కాలేయ సమస్యలతో పాటు మరణం కూడా సంభవించవచ్చని అధికారులు చెబుతున్నారు. మాదక ద్రవ్యాలు అనేక కుటుంబాలను దెబ్బతీస్తున్నాయని.. యువత, విద్యార్థులు ఇలాంటి చెడు అలవాట్లు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై నిఘా ఉంచాలని %ూచీూదీ% అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డ్రగ్స్ సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే 8712671111 నంబర్‌కు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



**నర్సంపేట, నేటి కేసరి, జూన్ 23:**

గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యమని గ్రహించి పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిఅన్నారు.బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన మండల పార్టీ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 40మంది బీజేపీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు గారు,జిల్లా నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు గారు, పెరుమాండ్ల కోటి గారు,వల్లే పార్వతలు గారు,మండల కార్యదర్శి మద్రి నాగరాజు గారు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి గారు, యువమోర్చ నాయకులు తిమ్మాపురం శివ గారు, దికొండ సునీల్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించటం సరికాదు విద్యారంగ తిరోగమన చర్య, ఉత్తర్వులు నిలిపివేయాలి

-డి టి ఎఫ్ డిమాండ్




**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి జూన్ 22**

:డిటిఎఫ్ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం రోజున గర్ల్స్ హై స్కూల్ జగిత్యాలలో సమావేశం నిర్వహించారు.

పలు విద్యారంగ సమస్యల గురించి చర్చించారు.రాష్ట్రంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని ఇది విద్యారంగ తిరోగమన చర్యయని, మరింత విద్యారంగా సంక్షోభానికి దారితీస్తుందని వెంటనే ఈ ఉత్తర్వులను విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నరేందర్ డిమాండ్ చేచారు.629 మండలాలు 1, 817 క్లస్టర్ల పరిధిలో ఉన్న 24,146 పాఠశాలలను తనిఖీ చేయడానికి పది సంవత్సరాలు అనుభవం ఉన్న సుమారు రెండువేలకుపైగా ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించి ప్రతి సంవత్సరం, విద్యా సంవత్సరం పొడవునా వారిని తనిఖీ బాధ్యతలలో ఉంచడంవల్ల ,వారు సేవలందిస్తున్న ఆయా పాఠశాలలలో బోధన స్తంభించిపోతుందని ఫలితంగా విద్యా ప్రమాణాలు కుంటు పడతాయని అన్నారు. ఒకవైపు ప్రభుత్వం రాష్ట్రమంతా అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాలకు చర్యలు తీసుకుంటామని చెబుతూనే ఇలాంటి చర్యలకు పాల్పడడం అనాలోచితమైన చర్యఅని తెలిపారు.కామన్ సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి పూర్తిస్థాయి మండల విద్యాధికారులను, ఉప విద్యాశాఖ అధికారులను, జిల్లా విద్యాశాఖాధికారులను నియమించి పాఠశాలల పర్యవేక్షణ కొనసాగించాలని , తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తూ విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇప్పటికే పాఠశాలల్లో వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీలు ఉండడంవల్ల బోధన స్తంభించిపోతున్నదని వెంటనే డీఎస్సీ ప్రకటించి ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు దాశెట్టి రవీందర్ రెడ్డి ఇంద్రాల రామేశ్వర్ కార్యదర్శులు నీలం సంపత్,మొగిలి గంగరాజు, గట్ల సంతోష్, గడప రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే 2కె రన్ జగిత్యాల జిల్లా యువజన, క్రీడల శాఖ

**నేటి కేసరి జగిత్యాల జూన్ 22:**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ జగిత్యాల అనుమతితో జగిత్యాల జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నేడే సోమవారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో ఉదయం 06 గంటల 30 నిమిషాలకు అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం సందర్భంగా 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు, కోచులు, క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలుతో పాటు పాత్రికేయ మిత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ కోరారు.

## గుండం కుమారస్వామి చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

-నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట, నేటి కేసరి, జూనియర్ 23:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుండం రేవన్ తండ్రి గుండం కుమారస్వామి చిత్ర పటానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఊరుగొండ శివ కుమార్, బహుజన నాయకులు రొడ్డ శ్రీకాంత్, ఊరటి కుమార్, వంగ మహేష్, జేయేందర్ తో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు



**ఖానాపురం, నేటి కేసరి, జూన్ 23:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలో బుధరావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నేలమారి విజయ-నాగరాజు కుమార్తె నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట్రావు నరసయ్య లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె మౌలానా, కోడి సోమలింగం, నారగోని రమేష్, సుధా గాని మురళి, సింగు సుధాకర్, వెంకట్ నారాయణ, మల్యాల మధు, జేరిపోతుల వెంకటేశ్వర్లు, పసునూరి వెంకన్న, ఆబోతు అశోక్, పట్ట పరుపు రాజ్ కుమార్, సోమారపు రవి, బత్తిని భాగ్య నరసయ్య మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమాసియా సంక్షోభంతో పెరుగుతున్న ముడి చమురు ధరలు..



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల (%ావీజం%) ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే ప్రక్రియ.ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ (%ాచీ+%) ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగుతుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారతదేశం ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది.

# ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు..

## ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్



ఇజ్రాయెల్–ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మామీ ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.

# జనగణనకు గెజిట్ విడుదల చేసిన కేంద్రం



ఎంతోకాలంగా వాయిదాపడుతూ వస్తున్న జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నది. దేశంలో 16 ఏండ్ల తర్వాత చేపడుతున్న ఈ జనగణనకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ (%+ఖఓవ్వ చీశీఅటఅఝఅశీఅ%) సోమవారం విడుదలైంది. కేంద్ర హోం శాఖ ఈ గెజిట్‌ను విడుదల చేసింది. రెండు దశల్లో జరుగనున్న ఈ ప్రక్రియ మొత్తంగా 16వదికాగా, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. 2027 మార్చి 1వ తేదీ నాటికి ఇది పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026, అక్టోబర్ 1 నుంచి, రెండో దశలో భాగంగా 2027, మార్చి 1 నుంచి దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో జన గణనను చేపట్టనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం ప్రకటించింది. ఈ సారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది.16 ఏండ్ల తర్వా..దేశంలో జనగణనను పదేండ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో ఈ ప్రక్రియను చేపట్టారు. రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. వాస్తవానికి 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే, కొవిడ్ కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. అయితే, ఇప్పుడు 16 ఏండ్ల తర్వాత తొలిసారిగా జనాభా గణనను నిర్వహించనున్నారు. దీంతోపాటు తొలిసారిగా కులగణనను కూడా చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటే కులగణనను కూడా చేపట్టనున్నట్టు గత నెలలో కేంద్రం వెల్లడించడం తెలిసిందే. కాగా జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి ఇప్పటికే 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్టు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అందులో ఓ కొత్త ప్రశ్న కూడా ఉంది. అదే ఈ జనగణన ప్రత్యేకత.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1931 నుచి ఒకే విధమైన ప్రశ్నలే అడుగుతూ వస్తున్నారు. అయితే 1951 నుంచి ఇప్పటి వరకు అడగని ఒక ప్రశ్న ఈసారి జనగణనలో అడుగుతారు. అదే మీ కులం ఏంటి? అని. ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల గురించి సమాచారం ఇంతకు ముందే ఉంది. అయితే ఈసారి జనగణనలో ప్రతి ఒక్కరికీ తమ కులం గురించి చెప్పే ఆప్షన్ ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో ఈసారి వస్తున్న పెద్ద మార్పు ఇదే. 1931 తర్వాత ఇప్పుడు జనగణన, కులగణనను ఒకేసారి చేపడుతున్నారు.

## అత్యుత్సాహం.. కస్టమర్లను బలవంతంగా పంపించేసి.. నిలోఫర్ కేఫ్‌ను మూసివేసిన పోలీసులు



హైదరాబాద్‌లో పోలీసులు మరోసారి అత్యుత్సాహం చూపించారు. తెలంగాణ భవన్ సమీపంలో బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 12లో ఉన్న నిలోఫర్ కేఫ్‌ను ఉన్నపళంగా మూసివేయించారు. కేఫ్ లోపల ఛాయ్ తాగుతున్న కస్టమర్లను కూడా బలవంతంగా బయటకు నెట్టుకొచ్చి అక్కడి నుంచి పంపించేశారు.%ఫార్ములా ఈ కార్ రేసు కేసులో విచారణ భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో పాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు తెలంగాణ భవన్ నుంచి బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం గేటు వద్దే బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కార్యకర్తలు నిలోఫర్ కేఫ్ దగ్గర గుమిగూడే అవకాశం ఉందని భావించిన పోలీసులు అత్యుత్సాహం చూపించారు. నిలోఫర్ కేఫ్‌లో ఛాయ్ తాగుతున్న వారిని బలవంతంగా బయటకు పంపించేశారు. అనంతరం కేఫ్‌ను మూసివేశారు. దీన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను కూడా అక్కడి నుంచి పంపిచేశారు. అలాగే కేఫ్ సమీపంలో కనిపించిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

## ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ దాడులు.. 38 మంది పాలస్తీనియన్లు మృతి



గాజాలో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. తాజాగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 38 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పలువురు గాయపడినట్లు పేర్కొంది.కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం మొదలైన విషయం తెలిసిందే. ఈ గాజా పోరు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 50 వేలు దాటింది. ఈ యుద్ధంలో 55 వేల మందికిపైగా మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 1,24,901 మంది గాయపడినట్లు పేర్కొంది. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలు తెలిపాయి. గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇటీవలే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. గాజాస్ట్రిప్‌ను సంపూర్ణంగా స్వాధీనం చేసుకునే వరకు ఇజ్రాయిల్ వెనుకడుగు వేయబోదన్నారు. గాజాస్ట్రిప్ వద్ద భీకర పోరు సాగుతోందని, దాంట్లో ప్రగతి సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. గాజాస్ట్రిప్ ఏరియాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు. విజయం సాధించాలంటే ఆ దిశగానే ప్రయత్నాలు సాగించాల్సి ఉంటుందన్నారు.

## దేశవ్యాప్తంగా జియో నెట్‌వర్క్ డౌన్.. యూజర్ల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు




దేశవ్యాప్తంగా జియో నెట్‌వర్క్ డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా మొబైల్ ఇంటర్నెట్, ఫోన్ కాల్ , జియోఫైబర్ సర్వీసులలో సమస్యలు తలెత్తాయి. దాంతో యూజర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యపై యూజర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు కేవలం 400 ఫిర్యాదులు అందగా.. ఆ తర్వాత గంటసేపట్లో అంటే 2.45 కల్లా ఫిర్యాదుల సంఖ్య 12 వేలు దాటింది.నెట్‌వర్క్ ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్ డిటెక్టర్ ప్రకారం.. 56 శాతం మంది జియో యూజర్స్ మొబైల్ ఇంటర్నెట్ సమస్యను, 32 శాతం మంది ఫోన్ కాల్స్ సమస్యను, 12 శాతం మంది జియోఫైబర్ నెట్‌వర్క్ సమస్యను ఎదుర్కొన్నారు. ఈ సమస్యలపై ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కేరళ, హైదరాబాద్‌ల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. ఈ ఔటేజ్‌కు కారణం ఏందనే దానిపై జియో అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## అమెరికాలో కాల్పులు.. చిన్నారి సహా ముగ్గురు మృతి



అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. ఉటా రాష్ట్రంలోని సెంటెనియల్ పార్క్ లో జరిగిన ఈ ఘటనలో ఎనిమిది నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.ఆదివారం రాత్రి వెస్ట్‌ఫెస్ట్ కార్నివాల్‌లో కాల్పులు జరిగినట్లు వెస్ట్ వ్యాలీ సిటీ పోలీసులు తెలిపారు. 'సెంటెనియల్ పార్క్‌లో జరుగుతున్న వెస్ట్‌ఫెస్ట్‌లో కాల్పులు జరిగాయి' అని పోలీసులు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ ఘటనలో 8 నెలల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. మరో ఇద్దరు గాయపడినట్లు వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బిట్‌కాయిన్ రికార్డ్..

బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది.ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించింది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా -110,000 (రూ.91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

పలు కంపెనీల ఆసక్తి...మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు -0 బిలియన్ల (రూ.4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్ కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హెూల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది.రానున్న రోజుల్లో..ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం 1 కోటి కంటే ఎక్కువ) చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో వంటి ఇతర కాయిన్‌లు కూడా పెరుగుదలను నమదు చేశాయి.

# బిజినెస్

## నష్టాల నుంచి బయటపడ్డ మార్కెట్లు..
## 769 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. గురువారం భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు శుక్రవారం భారీగా పెరిగాయి. అమెరికా బాండ్లపై రాబడులు తగ్గడం కలిసివచ్చింది. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ, ఫైనాన్షియల్, బ్యాంకింగ్ రంగాల షేర్లు రాణించడంతో మార్కెట్లు భారీగా పెరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 80,897.00 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,897.00 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 81,905.17 పాయింట్లు పెరిగింది.

చివరకు 769.09 పాయింట్లు పెరిగి.. 81,721.08 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 243.45 పాయింట్లు లాభపడి.. 24,853.15 వద్ద ముగిసింది. ఎటర్నల్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బీఐ లెఫ్ ఇన్సురెన్స్, నెస్లే, అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, ట్రెండ్ లాభాల్లో ముగిశాయి. ఇక సన్‌ఫార్మా, గ్రాసిమ్ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసీజీ 1.6 శాతం, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్, నిఫ్టీ ఐటీ ఒక్కొక్కటి ఒకశాతం పెరిగాయి. బ్యాంక్ 0.8 శాతం, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, 0.7 శాతం నుంచి 0.5 శాతం వరకు పెరిగాయి. ఫార్మా మాత్రమే 0.4 శాతం పడిపోయింది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వంట నూనెల్లో ది బెస్ట్ ఆయిల్ ఇది..
### దీన్ని వాడారంటే మీకు ఎలాంటి వ్యాధులు ఉండవు..!

చాలా మంది వంట చేసందుకు రిఫైన్డ్ నూనెలను ఉపయోగిస్తుంటారు. రిఫైన్డ్ పల్లి నూనె, పొద్దు తిరుగుడు విత్తనాల నూనె, బ్రాన్ ఆయిల్‌ను వాడుతారు. కానీ రీఫైన్ చేయబడిన వంట నూనెలు మన ఆరోగ్యానికి మంచివి కావని, గానుగలో ఆడించిన నూనెలను వాడితేనే మంచి జరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. రీఫైన్ చేయబడిన నూనెలను ఒక ఉష్ణోగ్రత వద్దకు వేడి చేస్తే వాటిల్లో హానికారక సమ్మేళనాల పరిమాణం పెరుగుతుంది. అలాంటి నూనెలను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడితే ఆ సమ్మేళనాల పరిమాణం మరింత పెరిగి అవి మన శరీరంలో చేరి మనకు తీవ్రమైన అనారోగ్యాలను కలగజేస్తాయి. అదే గానుగలో ఆడించిన నూనెలు అయితే అంత త్వరగా సమ్మేళనాలను ఏర్పరచవు. కాబట్టి గానుగలో ఆడించిన నూనెలను వాడాలని సూచిస్తుంటారు. అయితే అలాంటి



నూనెల్లో ఆలివ్ నూనె కూడా ఒకటి. సాధారణంగా ఆలివ్ నూనె మనకు రీఫైన్డ్ చేయబడినది లభించదు. దీన్ని గానుగలో ఎలాగైతే తయారు చేస్తారో దాదాపుగా అదే క్వాలిటీతో మనకు లభిస్తుంది. దీన్నే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ అని కూడా పిలుస్తారు. ఈ క్రమంలో ఇలాంట ఆలివ్ ఆయిల్‌ను వాడితే ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా అడ్డుకోవచ్చు.

హైబీపీ తగ్గేందుకు..ఆలివ్ ఆయిల్‌లో ఓలియోకాంథల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆలివ్ ఆయిల్‌ను వాడితే నొప్పులను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆలివ్ ఆయిల్ రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌ను వాడితే రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్‌ను కరిగించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్, స్ట్రోక్స్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు ఆలివ్ ఆయిల్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలను ఖర్చు చేసి కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు తగ్గుతారు.

టైప్ 2 డయాబెటిస్‌కు..టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులను నాశనం చేస్తుంది. జీర్ణాశయ అల్సర్లను తగ్గిస్తుంది. ఇలా ఆలివ్ ఆయిల్‌తో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని వంటల్లో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా రాత్రి పూట ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా అప్లై చేయవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

## తరచూ బిర్యానీని తింటున్నారా..? అయితే రోగాలకు స్వాగతం పలుకుతున్నట్లే..!

ప్రస్తుతం దేశంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా సరే ప్రజలు నాన్ వెజ్ రుచులను విడిచిపెట్టకుండా తింటున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో రీల్స్ లేదా యూట్యూబ్‌లో షార్ట్స్‌ను చూస్తున్న నెటిజన్లు వాటిల్లో వచ్చే ఫుడ్ వీడియోలను చూసి మైమరిచిపోతున్నారు. ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే చాలా వరకు రెస్టారెంట్లలో అనేక నాన్ వెజ్ వెరైటీలతోపాటు బిర్యానీ వెరైటీలు కూడా లభిస్తున్నాయి. అయితే ఘుమ ఘుమలాడే బిర్యానీని తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దాని రుచికి దాసోహం అయిపోయి బానిసగా మారితేనే కష్టం. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి జిహ్వా చాపల్యం తీర్చుకునేందుకు బిర్యానీని టేస్ట్ చేయవచ్చు. కానీ తరచూ బిర్యానీని తింటే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బిర్యానీని తరచూ తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు.అధికంగా క్యాలరీలు..బిర్యానీలో అధికంగా క్యాలరీలు ఉంటాయి. ఏ రకానికి చెందిన బిర్యానీ అయినా సరే కొంచెం అటు ఇటుగా క్యాలరీలు మాత్రం అధికంగానే ఉంటాయి. బిర్యానీ తయారీలో బియ్యం, మాంసం, నెయ్యి, అధికంగా నూనె, జీడిపప్పు వంటి వాటిని వాడుతారు. ఇవన్నీ అధికంగా క్యాలరీలను కలిగి ఉండే ఆహారాలే. కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో పెద్ద ఎత్తున క్యాలరీలు చేరుతాయి. ఇవి కొవ్వుగా మారుతాయి. ఈ క్రమంలో తరచూ బిర్యానీని తింటే అధికంగా బరువు పెరిగిపోతారు. వ్యాయామం లేదా శారీరక శ్రమ చేస్తే ఓకే. లేదంటే తరచూ బిర్యానీని తింటే స్థూలకాయం వస్తుంది. ఇది టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు, లివర్ వ్యాధులకు కారణం అవుతుంది.

గుండె జబ్బులు వచ్చే ప్రమాదం..బిర్యానీలో కొవ్వులు అధికంగా ఉంటాయి. బిర్యానీలో అనారోగ్యకరమైన ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. వండే వారు నాణ్యత లేని నెయ్యి లేదా పామాయిల్ వంటి వాటిని వాడితే అలాంటి బిర్యానీలో కొవ్వులు ఇంకా అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌లకు కారణం అవుతుంది. బిర్యానీలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇందులో సోడియం ఉంటుంది కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో సోడియం స్థాయిలు సైతం పెరుగుతాయి. దీంతో బీపీ పెరుగుతుంది. ఇది హార్ట్ స్ట్రోక్‌లకు కారణం అవుతుంది. అలాగే కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు చేటు..బిర్యానీని అధికంగా తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి ఏర్పడుతుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గుండెలలో మంట, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. అలాగే బిర్యానీలో ఉండే మసాలాల కారణంగా కొందరికి పొట్టలో తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది విరేచనాలను కూడా కలిగిస్తుంది. బిర్యానీని తరచూ అధికంగా తినడం వల్ల జీవన శైలి సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్‌తోపాటు గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుందని అంటున్నారు. బిర్యానీని తింటే కొందరికి పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో పోషకాహార లోపం ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. కనుక బిర్యానీని తరచూ తినకూడదని, ఎప్పుడో ఒకసారి అయితే ఫర్వాలేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



# నైట్ పార్టీకి రూ.35 లక్షలు...

## చిక్కుల్లో డ్రాగన్ బ్యూటీ... లిక్కర్ స్కాంలో పేరు



ఇటీవల తమిళ చిత్రం డ్రాగన్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారి లేటెస్ట్ సౌత్ సిని సెన్సేషన్, అస్సాం బ్యూటీ కయాదు లోహర్ కొత్త సమస్యల్లో చిక్కుకుంది. సినిమా టికెట్లు ఐదేండ్ల క్రితం శ్రీవిష్ణు అల్లూరి చిత్రంతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఇటీవల తమిళ చిత్రం డ్రాగన్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్‌గా మారింది అస్సాం బ్యూటీ కయాదు లోహర్. ఆ ఒక్క చిత్రంతో వచ్చిన గుర్తింపుతో ఇప్పుడు చేతిలో డజన్‌కు పైగా సినిమాలతో ఇతర యువ హీరోయున్లను మించిన జెట్ స్పీడుతో దూసుకెళుతుంది. యూత్ కలలరాణిగా అదిరిపోయే ఫాలోయింగ్ సైతం సొంతం చేసుకుంది. ఇదే స్పీడుతో తెలుగులో విశ్వక్ సేన్, రవితేజ, తమిళంలో శింబు, జీవీ ప్రకాశ్, ఆధ్వర్వ మురళి హీరోగా వస్తున్న సినిమాల్లో అవకాశం దక్కించుకుంది.సినిమా టికెట్లుఅయితే ఇప్పుడు ఈ అమ్మడు పెద్దచిక్కులో పడింది. ఇటీవల తమిళనాడులో బయటపడి సంచలనం సృష్టిస్తున్న తమిళనాడు %ూూహీూజ% లిక్కర్ స్కామ్‌లో కయాదు లోహర్ కు ప్రమేయం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ లిక్కర్ కుంభకోణంలో భాగంగా నిర్వహించిన ఈడీ రైడ్స్‌లో పట్టుబడిన నిందితులు ఏర్పాటు చేసిన మై ఫ్రోఫైల్ నైట్ పార్టీల్లో కయాదు పాల్గొందని అందుకు గాను రూ.35 లక్షలు వసూలు చేసినట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో న్యూస్ బాగా వైరల్ అవుతోంది.కాగా ఈ వార్తలపై సదరు నటి కయాదు లోహర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతా ఫేక్ న్యూస్ అని అనవసరంగా ఇన్వాల్స్ చేస్తున్నట్లు వాపోయిందని తెలుస్తోంది. అయితే ఇంతా జరుగుతన్నప్పటికీ హీరోయిన్ కయాదు అధికారికంగా ఇంతవరకు ఎక్కడా ప్రకటన చేయక పోవడం గమనార్హం.



# రెండు వారాల్లో ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్ : నిర్మాత ఎస్‌కేఎన్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ (%=ఝుయు ఝుఎ%). టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరో రెండు వారాల్లో రాజాసాబ్ టీజర్ రాబోతుందని బేబి నిర్మాత ఎస్‌కేఎన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక మూవీ ఈవెంట్‌లో ఆయన వెల్లడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.





# జయం రవి-ఆర్తీ విడాకుల వివాదం..

## కెనీషా ఫ్రాన్సిస్‌కు హత్య బెదిరింపులు

తమిళ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తీ విడాకుల వివాదం రోజుకో మలుపు తిరుగుతున్న విషయం తెలిసిందే. జయం రవి, ఆర్తీల విడాకుల కేసు ప్రస్తుతం కోర్టులో నడుస్తోంది. ఈ క్రమంలో ఆర్తీ తన భర్త నుంచి నెలకు రూ. 40 లక్షల భరణం కోరుతూ పిటిషన్ దాఖలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అలాగే, తమ విడిపోవడానికి "మూడో వ్యక్తే" కారణమని ఆర్తీ పరోక్షంగా కెనీషాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తన వద్ద ఆధారాలు ఉన్నాయని కూడా ఆమె తెలిపారు. ఇదిలావుంటే జయం రవితో సంబంధం ఉందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న గాయని కెనీషా ఫ్రాన్సిస్, తనకు హత్య బెదిరింపులు వస్తున్నాయని వెల్లడించారు. అంతేకాదు, తాను తప్పు చేస్తే తనను కోర్టుకు తీసుకెళ్లాలని సవాల్ విసిరారు. కెనీషా ఫ్రాన్సిస్ సోషల్ మీడియాలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. తనకు హత్య బెదిరింపులు వస్తున్నాయని, తనను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. "నేను తప్పు చేస్తే, నాపై మీకు ఆధారాలు ఉంటే, నన్ను కోర్టుకు తీసుకెళ్ళండి" అని ఆమె సవాల్ విసిరారు. ఈ వివాదంలో తనను అకారణంగా నిందిస్తున్నారని, తనపై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని ఆమె పరోక్షంగా పేర్కొన్నారు. జయం రవి-ఆర్తీల వివాదం కోలీవుడ్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, కెనీషా ఫ్రాన్సిస్ చేసిన వ్యాఖ్యలు ఈ వ్యవహారానికి మరింత ఉత్కంఠను జోడించాయి. మరోవైపు జయం రవి-ఆర్తీ విడాకుల కేసు తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది.

# థాంక్ యూ డియర్ ఫస్ట్ లుక్ లాంచ్



రియల్ స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ ఇప్పటికే చిత్రసీమలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పుడు శ్రీహరి తమ్ముడు శ్రీధర్ కొడుకు ధనుష్ సైతం హీరోగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అతని రెండో సినిమా 'థాంక్ యూ డియర్' విడుదలకు సిద్ధమైంది... సినిమా టికెట్లు

అర్ధాంతరంగా తనువు చాలించిన రియల్ స్టార్ శ్రీహరి చిత్రసీమలో ఎంతోమందికి లైఫ్ ఇచ్చారు. అయితే ఇప్పుడు ఆయన కుటుంబ సభ్యులు మాత్రం సినిమా రంగంలో నిలదొక్కుకోవడానికి కాస్తంత ఇబ్బందులు పడుతున్నారు. శ్రీహరి తనయుడు మేఘాంశ్ 'రాజ్ దూత్' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఆ తర్వాత సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో 'కోతికొమ్మచ్చి' చిత్రంలో నటించాడు కానీ అది విడుదల కాలేదు. ఇప్పుడు శ్రీహరి ఉండగానే కొన్ని చిత్రాల్లో నటించిన ఆయన తమ్ముడు శ్రీధర్ కొడుకు ధనుష్ రఘుముద్రి హీరోగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ధనుష్ గత యేడాది విడుదలైన 'తంత్ర' మూవీలో కీ-రోల్ ప్లే చేశాడు. అందులో అనన్య నాగళ్ళ ప్రధాన పాత్రను పోషించింది. ఇప్పుడు ధనుష్ రఘుముద్రి మరో సినిమాలో హీరోగా నటించాడు. అదే 'ధ్యాంక్ యూ డియర్'.సినిమా టికెట్లు హెబ్బా పటేల్, రేఖ నిరోషా, వీరశంకర్, నాగ మహేష్, రవి ప్రకాష్, ఛత్రపతి శేఖర్, బలగం సుజాత తదితరులు కీలక పాత్రు పోషించిన ఈ సినిమాను తోట శ్రీకాంత్ కుమార్ డైరెక్షన్ లో పప్పు బాలాజీ రెడ్డి నిర్మించారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ ను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఆవిష్కరించారు. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసించారు. ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరుకున్నారు.సినిమా టికెట్లు ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం యువతని కచ్చితంగా ఆకట్టుకొని విజయవంత మవుతుందని అన్నారు.


విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20


NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com